క్లుప్తంగా

అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభ



నిజామాబాద్‌నాగారం: అంతర్జాతీయ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో జిల్లా కేంద్రానికి చెందిన మాస్టర్ వినోద్ నాయక్ సత్తా చాటారు. ఈనెల 26, 27 తేదీల్లో థాయిలాండ్‌లో జరిగిన చాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించారు. ఆయన జిల్లాలో ఎంతో మంది చిన్నారులకు తైక్వాండోలో శిక్షణ నిస్తున్నారు. వినోదనాయక్ రజత పతకం సాధించడంపై తైక్వాండో క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

వర్సిటీ అభివృద్ధికి రూ.200 కోట్లు కేటాయించాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి బడ్జెట్‌లో రూ.200 కోట్ల నిధులను కేటాయించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం తెయూ ఓల్డ్ బాయ్స్ హాస్టల్‌లో పీడీఎస్‌యూ నాయకులు విలేకరులతో మాట్లాడారు. మెయిన్ క్యాంపస్‌లో విద్యార్థినులకు హాస్టల్ సరిపోక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. క్యాంపస్‌లో ఆడిటోరియం, మినీ స్టేడియం నిర్మించి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలన్నారు. నాయకులు మోహిత్, రవీందర్, అక్షయ్, ఆకాష్, హన్మాండ్లు, శివసాయి, సాయిప్రకాష్ పాల్గొన్నారు.

మెస్ చార్జీలు పెంచాలి

నిజామాబాద్‌అర్బన్ : హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని పీడీఎస్‌యూ నగర సహాయ కార్యదర్శి వంశీ డిమాండ్ చేశారు. శనివారం నాందేవ్‌వాడలోని ఎస్సీ హాస్టల్ ఎదుట వారు మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు వెంటనే పెంచాలన్నారు. హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలన్నారు. విజయ్, సతీష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ



సిరికొండ: వనపర్తిలో ఈ నెల 28న నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు రమేష్ కోరారు. రావుట్ల గ్రామంలో జీపీ కార్మికులతో కలిసి మహాసభల పోస్టర్లను ఆయన శనివారం ఆవిష్కరించారు. దామోదర్, సాయారెడ్డి, రమేష్, రవి, నర్సయ్య, లక్ష్మీ, రాజన్న పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



జక్రాన్‌పల్లి : బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారిని మండల నాయకులు శనివారం సన్మానించారు. నిజామాబాద్‌లో నిర్వహించిన పార్టీ సమావేశంలో వారు జిల్లా అధ్యక్షుడికి శాలువా కప్పి సత్కరించారు. సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు జగడం పోశన్న, నల్లగుట్ట తండా సర్పంచ్ మూడ్ మోహన్, నాయకులు అర్గుల్ దినేష్, అమర్‌జీవన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

డెస్కు బెంచీల వితరణ



జక్రాన్‌పల్లి : మండలంలోని మునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన రావుట్ల ప్రేమ్‌సాగర్ (సబ్ ఇన్‌స్పెక్టర్) డెస్కు బెంచీలను అందజేశారు. ప్రేమ్‌సాగర్ తండ్రి సాయన్న చేతుల మీదుగా డెస్కు బెంచీలను విద్యార్థులకు పంపిణీ చేశారు. సర్పంచ్ సాయరెడ్డి, ఉపసర్పంచ్ సాయన్న, హెచ్‌ఎం రాజేశ్వరీ దేవి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు..

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను చిట్యాగల శేఖర్ అందజేశారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆఫీసు సబార్డినేట్‌గా విధులు నిర్వర్తిస్తున్న శేఖర్ తన తండ్రి భూమన్న జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. హెచ్‌ఎం జంగం అశోక్, ఉపాధ్యాయులు సంజీవ్‌కుమార్, గౌతమి, లలిత, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

30న మండల సమావేశం

జక్రాన్‌పల్లి : జక్రాన్‌పల్లి మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 30న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బ్రహ్మానందం తెలిపారు. ఎంపీపీ కుంచాల విమల అధ్యక్షతన మంగళవారం ఉదయం నిర్వహించనున్న సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు హాజరు కావాలని కోరారు.

యథేచ్ఛగా మొరం దందా



గుండారం గుట్ట వద్ద మొరం తరలించడానికి సిద్ధంగా ఉన్న టిప్పర్లు(ఫైల్)

- గుండారం గుట్టను ఖాళీ చేస్తున్న వ్యాపారులు
- పట్టించుకోని అధికారులు



నిజామాబాద్ రూరల్ : నిజామాబాద్ రూరల్ మండలంలో మొరం దందా యథేచ్ఛగా సాగుతోంది. మండలంలోని గాంధీనగర్, గుండారం, మల్లారం, ధర్మారం గ్రామాల శివారులో గుట్టలు ఎక్కువగా ఉన్నాయి. ఆయా గుట్టలపై మొరం వ్యాపారుల కన్ను పడింది. ఏడాది నుంచి గుండారం, గాంధీనగర్ గుట్టల నుంచి అక్రమంగా మొరం తరలిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో బడా నాయకులే మొరం తవ్వి గుట్టలను ఖాళీ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు స్థానిక ప్రజాప్రతినిధులు సైతం అక్రమంగా మొరం తవ్వి సొమ్ము చేసుకుంటున్నారు. వారం క్రితం నిజామాబాద్ రూరల్ మండలంలోని గాంధీనగర్ శివారులో అక్రమంగా మొరం తరలిస్తున్న జేసీబీ, మూడు టిప్పర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఇంత జరుగుతున్నా స్థానిక అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడలేదు. అధికారుల తీరు పలు అనుమానాలకు తావిస్తోంది. ఓ గ్రామానికి చెందిన వీడీసీ సభ్యులు అక్రమ మొరం తవ్వకాలు చేపట్టినప్పుడు టిప్పర్‌కు వంద రూపాయలు చొప్పున వసూలు చేసినట్టు సమాచారం. అభివృద్ధి కమిటీలే గ్రామంలో ఉన్న మొరాన్ని ఇసుకను అక్రమంగా తవ్వడానికి అనుమతులు ఇస్తే అధికారులు ఉండి ఏం లాభం అని ప్రజలు అంటున్నారు. గత ప్రభుత్వంలో బడా నాయకుల అండదండలతో గ్రామాల్లో మొరం తవ్వకాలు ఇష్టానుసారంగా చేపట్టారు. అదేవిధంగా ఇసుకను సైతం నగరానికి తరలించి రూ.లక్షల్లో సంపాదించారు. ఇసుక తరలింపుతో భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాప్రతినిధులే తవ్వుతున్నారు..



రూరల్ మండలంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులే అక్రమంగా మొరం తవ్వకాలు చేపట్టారు. ప్రజాపాలన మరిచి అక్రమంగా మొరం దందా చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలి.

– కొర్వ రాజేంద్రప్రసాద్, ఖానాపూర్

చర్యలు చేపడతాం



రూరల్ మండలంలో మొరం అక్రమ తవ్వకాలపై చర్యలు చేపడతాం. అధికారులు ఎన్నికల విధుల్లో బిజీగా ఉన్న సమయంలో కొందరు తవ్వకాలు చేపట్టారు. మండలంలో ఎక్కడైనా మొరం తవ్వకాలు చేపడితే సమాచారం ఇవ్వాలి. – అనురుద్, తహసీల్దార్

యాదవరావు సేవలు జిల్లాకే గర్వకారణం



కందకుర్తి యాదవరావును సన్మానిస్తున్న బ్రాహ్మణ సంఘం సభ్యులు

నిజామాబాద్ సిటీ : తెలుగు, మరాఠీ, హిందీ భాషల్లో సుమారు 700 పైగా చరిత్ర పరిశోధనలు చేసిన కందకుర్తి యాదవరావు సేవలు జిల్లాకే గర్వకారణమని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఇందూరు అధ్యక్షుడు కిరణ్ దేశ్ ముఖ్ అన్నారు. సాహిత్యంలో యాదవరావుకు జాతీయ పురస్కారం వచ్చిన సందర్భంగా శనివారం స్థానిక జండాగల్లీలోని ఆయన నివాసంలో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కిరణ్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా కందకుర్తి గ్రామానికి చెందిన కందుకుర్తి యాదవరావు సాహిత్యం, చరిత్రపై అభిమానంతో తన ఇంట్లోనే ఒక చరిత్ర గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి రొట్టె సురేష్ శర్మ, ఉదయ్ బోధంకర్, పురుషోత్తం పట్వారి, సభ్యులు లక్ష్మీనారాయణ భరద్వాజ్, రమేష్ కులకర్ణి, జనగామ చంద్రశేఖరశర్మ, కోస్లీ చంద్రశేఖర్, గుండెరావు, ప్రొఫెసర్ చంద్రశేఖర్, మల్లికార్జున్, రొట్టె వీణా, చరిత్ర పరిశోధకుడు ఆనంద్ పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ ఈవోకు ప్రశంస



నిజామాబాద్ రూరల్ : మండలంలోని మాధవనగర్ సాయిబాబా ఆలయ ఈవో శ్రీరాంరవీందర్‌గుప్తాకు శుక్రవారం గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఆయనను పలువురు అభినందించారు.

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్



సిరికొండ : సైన్స్‌పై ఆసక్తిని పెంచడానికి, సృజనాత్మకతను వెలికి తీయడానికి జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ దోహదపడుతుందని వేదిక జిల్లా ఉపాధ్యక్షులు నర్సయ్య అన్నారు. సిరికొండ సత్యశోధక్ పాఠశాలలో శనివారం టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. నర్సయ్య మాట్లాడుతూ.. మూఢ నమ్మకాల నిర్మూలన, శాస్త్ర ప్రచారం పెంపొందించడం బాధ్యతగా స్వీకరించి, ఆది నుంచి అవిరళ కృషి చేస్తున్న సంస్థ జనవిజ్ఞాన వేదిక అన్నారు. వేదిక ప్రతినిధి సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలి



కుక్కలకు టీకాలు వేస్తున్న వైద్యుడు బాబురావు

సిరికొండ : పెంపుడు కుక్కలకు యాంటీ రేబీస్ టీకాల వేయించాలని మండల పశుసంవర్ధక శాఖ అధికారి బాబురావు సూచించారు. మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు శనివారం టీకాలను వేశారు. 21 కుక్కలకు టీకాలు వేసినట్లు వైద్యుడు తెలిపారు. సర్పంచ్ యెన్నం రాజారెడ్డి, వీడీసీ చైర్మన్ బడాల సంతోష్, సిబ్బంది చంద్రశేఖర్, సతీష్, శేఖర్, నర్సయ్య పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం కార్యవర్గం ఎన్నిక



ధర్పల్లి: మండల కేంద్రంలోని పద్మశాలి సంఘంలో శనివారం పద్మశాలి సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాము నారాయణ, కార్యదర్శిగా క్యాదరి నారాయణ, కోశాధికారిగా అంకం ఆనంద్ కార్యవర్గ సభ్యులుగా గంగాధర్, స్వామి, విష్ణు శంకర్, నవీన్, రవి ఎన్నికయ్యారు.

కాంగ్రెస్‌లో చేరిన సర్పంచులు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న డీసీసీ అధ్యక్షుడు మానాల

ఖలీల్‌వాడి : నవీపేట్ మండలంలోని మట్టయ్య ఫారం సర్పంచ్ వకలపుడి రాము, అబ్బాపూర్ (ఎం) సర్పంచ్ ఎస్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ భూమయ్యతో పాటు నాగరాజు, పి కృష్ణ రావు, శ్రీనివాస్, కృష్ణ తదితరులు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో వీరికి డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పులి శ్రీనివాస్‌రావు, మోబిన్ ఖాన్, గోవర్ధన్ రెడ్డి, తాడ్బిలోలి సాయిరెడ్డి పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన బీసీ నాయకులు



ఎమ్మెల్సీ మహేశ్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

నిజామాబాద్ నాగారం: ఉమ్మడి నిజామాబాద్ బీసీ సంఘాల ఐక్య వేదిక నాయకులు శనివారం హైదరాబాద్ తరలివెళ్లారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ ఎంపీ వి హన్మంతురావును వారి నివాసాల్లో సన్మానించారు. నిజామాబాద్‌లో నిర్వహించే బీసీల చైతన్య సదస్సుకు హాజరు కావాలని వారిని ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నాయకులు ఆకుల రాఘవేందర్, బొబ్బిలి నర్సయ్య, కెంపుల నాగరాజు, ఎనుగందుల మురళి, రేవంత్, కరిపే గణేష్, శివకుమార్, రతన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయినిపై ఫిర్యాదు

నిజామాబాద్‌అర్బన్: వర్ని మండలం కోకల్‌దాస్ తండా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయిని శనివారం మధ్యాహ్నం 3 గంటలకే పాఠశాలకు తాళం వేసి వెళ్లిపోయారు. తండాకు చెందిన టీచర్ సెలవుల్లో ఉన్నారు. దీంతో పైడిమాల్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయినిని డిప్యుటేషన్‌పై పంపారు. ఆమె పాఠశాల సమయం సాయంత్రం 4.15 నిమిషాల వరకు ఉండగా మధ్యాహ్నం 3 గంటలకే తాళం వేసి వెళ్లిపోయారు. దీంతో కోకల్‌దాస్‌తండా గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి



కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్‌కు వినతి పత్రం అందించారు. నగర కార్యదర్శి మహేశ్ మాట్లాడుతూ నగరంలో గల ప్రభుత్వ హాస్టళ్లలో అందించే భోజనంలో సరైన నాణ్యతను పాటించకపోవడంతో విద్యార్థులు తరచూ ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నాయకులు వేణు, గణేష్, సాయి పాల్గొన్నారు.

హోరాహోరీగా షటిల్ టోర్నీ



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో కేబీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. ఓపెన్ డబుల్స్, ఫర్టీ ప్లస్ ఏజ్ రెండు విభాగాల్లో వేర్వేరుగా నిర్వహిస్తున్న టోర్నీలో 67 జట్లు పాల్గొంటున్నాయి. ఆయా జట్ల మధ్య పోటీ రసవత్తరంగా సాగుతోంది. శనివారం లీగ్, క్వార్టర్, సెమీఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించారు.

సమాచారం..

నేడు విద్యుత్ కోతలు

నిజామాబాద్‌నాగారం : నగరంలోని తిలగార్డెన్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ టౌన్–2 రాజశేఖర్ తెలిపారు. ఎల్లమ్మగుట్ట, ఖలీల్‌వాడి, సివిల్ హాస్పిటల్, గాంధీచౌక్, పూసలగల్లీ, రైల్వే స్టేషన్, సరస్వతినగర్ ప్రాంతాల్లో కరెంట్ ఉండదన్నారు.

దత్తాపూర్‌లో ఎన్‌సీడీ సర్వే

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని దత్తాపూర్‌లో వైద్యారోగ్య శాఖ సిబ్బంది దీర్ఘకాలిక వ్యాధుల సర్వే (ఎన్‌సీడీ)ను శనివారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ బీపీ, షుగర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారిని గుర్తించారు. ప్రభుత్వం నుంచి నెలకు సరిపోయే మందులు ఉచితంగా అందజేస్తామని, ప్రైవేట్‌కు వెళ్లి డబ్బులు వృథా చేయొద్దని సూపర్‌వైజర్ సురేందర్ సూచించారు. డొంకేశ్వర్ పీహెచ్‌సీకి వచ్చి అన్ని రకాల వైద్య సేవలు పొందాలన్నారు. ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ..

ఏఐఎస్ఎఫ్ క్యాలెండర్..



నిజామాబాద్‌అర్బన్ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) క్యాలెండర్‌ను శనివారం డీఈవో దుర్గాప్రసాద్ ఆవిష్కరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం, నాయకులు నవీన్, పవన్, నితిన్ పాల్గొన్నారు.

కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ ఆధ్వర్యంలో..



డిచ్‌పల్లి : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయా(కేజీబీవీ)ల్లో పని చేస్తున్న నాన్‌–టీచింగ్ వర్కర్స్‌ను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని సిబ్బంది డిమాండ్ చేశారు. డిచ్‌పల్లి మండలంలోని కేజీబీవీలో ప్రగతిశీల కేజీబీవీ నాన్‌–టీచింగ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంటర్ కాలేజీలుగా అప్ గ్రేడ్ అయిన కేజీబీవీల్లో కుక్, స్వీపర్, అటెండర్, స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. యూనియన్ ప్రతినిధులు సుజాత, కరుణశ్రీ, విజయ, పద్మ, మంజుల,గీత, శ్రీకన్య, భాగ్య, సుగుణ, కళావతి, పార్వతమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

టీపీఏ డైరీ..



నిజామాబాద్‌నాగారం : నిజామాబాద్ తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని శనివారం డీఐఈవో రఘురాజ్ ఆవిష్కరించారు. రఘురాజ్ మాట్లాడుతూ.. ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఆందోళనకు గురి కాకుండా సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మోటివేషన్ క్లాసులు నిర్వహించాలని కోరారు. టీపీఏ జిల్లా అధ్యక్షుడు వడియాల ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ మోటివేషనల్ క్లాసులు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. వంగ శ్రీహరి, సాయికుమార్, రమేష్ బాబు, రవీందర్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో..



ఖలీల్‌వాడి : మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ అన్నారు. తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్‌ను శనివారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ మకరంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. నాయకులు రాజేశ్వర్, గోవర్ధన్, శివకుమార్, కిరణ్, శంకర్, శశికళ, రజిని, సుజాత, రవికుమార్, శాంతి కుమార్, ప్రశాంత్, నవీన్‌కుమార్, పార్వతి పాల్గొన్నారు.

యువతను చైతన్యపర్చాలి



మాట్లాడుతున్న ఆల్గోట్ రవీందర్

మోపాల్ : సమాజంలో యువత దురలవాట్లకు బానిసలవుతున్నారని, వారిని పెడదారి పట్టకుండా చైతన్యపర్చాల్సిన బాధ్యత పీవైఎల్‌పై ఉందని పౌర హక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి ఆల్గోట్ రవీందర్ పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) నిజామాబాద్ డివిజన్ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. రవీందర్ మాట్లాడుతూ అక్రమాలు, అన్యాయాలు, దోపిడీని ఎదురించేలా యువతను సమీకరించాలన్నారు. ప్రజాపంథా డివిజన్ సహాయ కార్యదర్శి సాయాగౌడ్ మాట్లాడుతూ యువకులను నిరంతరం చైతన్యపర్చాలన్నారు. అనంతరం నిజామాబాద్ డివిజన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పీవైఎల్ జిల్లా కార్యదర్శి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నియామకం



సుభాష్‌నగర్ : నగరంలోని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యాలయంలో బజరంగ్‌దళ్ నగర కమిటీలో శనివారం పలువురిని నియమించారు. వారికి వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు దినేష్ ఠాకూర్ నియామకపత్రాలు అందజేశారు. బజరంగ్ దళ్ నగర సహ సంయోజక్‌గా ఇందూరు సురేష్, గాజుల్‌పేట్ ఉప నగరం సభ్యులుగా ఔదగిరి సుదీర్, మల్కాయి ప్రశాంత్, బాసోల్ల నికేష్, వినాయక్‌నగర్ ఉప నగరం సభ్యులుగా సాయికిరణ్ నియమితులయ్యారు. అలాగే వీహెచ్‌పీ నగర సేవ ప్రముఖ్‌గా మిట్టాపల్లి నరేష్ గౌడ్‌ను నియమించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, కోశాధికారి నాంపల్లి శేఖర్, జిల్లా సహ కార్యదర్శులు దాత్రిక రమేష్, అరుణ్‌రెడ్డి, వీహెచ్‌పీ నగర అధ్యక్షుడు కోడిమెల శ్రీనివాస్, నగర కార్యదర్శి రాంప్రసాద్ చటర్జీ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	45	60
బెండకాయ	60	80	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	45	60	ఆలుగడ్డ	15	30
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	25	50
పాలకూర	10	20	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	20	40
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు


చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సెడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,300	వెండి (కిలో)	75,600
22 క్యారెట్స్	59,290		

– నిజామాబాద్ బిజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)	
స్క్రీన్-1	కెప్టెన్ మిల్లర్(తెలుగు)-10.30 హనుమాన్(తెలుగు)- 1.20, 4.25,7.30, 10.30
స్క్రీన్-2	అయలాన్ -10.30,4.30,10.30 గుంటూరుకారం -1.30,7.30
స్క్రీన్-3	ఫైటర్(హిందీ)3డీ-10.20, 4.25,7.20,10.35 కెప్టెన్ మిల్లర్(తెలుగు)- 1.30,7.40
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)	
స్క్రీన్-1	ఫైటర్(హిందీ)-3డీ-8.40,12.15, 3.50, 7.25,11.00
స్క్రీన్-2	హనుమాన్(హిందీ)-12.00,3.20, 6.40,10.00
స్క్రీన్-3	గుంటూరుకారం-3.40, 10.10 నా సామిరంగ(తెలుగు)-7.00
స్క్రీన్-4	అయలాన్(తెలుగు)-12.50,7.20 కెప్టెన్ మిల్లర్(తెలుగు)-4.10,10.40
దేవి	హనుమాన్(తెలుగు)
నటరాజ్	ఫైటర్(హిందీ)
లలితామహల్	గుంటూరు కారం(తెలుగు)
విజయ్	కెప్టెన్ మిల్లర్ (తెలుగు)